CAREERINDIA

**CCE RF**
**CCE RR**

ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **04-L** ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

**Code No. : 04-L** **Subject : First Language — TELUGU**

( ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus )

(ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ + ಪುನರಾವರ್ತಿತ ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / Regular Fresh + Regular Repeater)

సామాన్య సూచనలు :

i) ఈ ప్రశ్నలతో కూడిన జవాబు పుస్తకములో లక్ష్యాధారిత మరియు విషయాధారిత మాదిరి గల మొత్తం 50 ప్రశ్నలున్నవి.

ii) ప్రతి యొక్క లక్ష్యాధారిత మాదిరి ప్రశ్నకు జవాబులను రాయుటకు స్థలము నివ్వబడినది. సరియైన జవాబును ఎన్నుకొని ఇచ్చిన స్థలములో క్రమాక్షరముతోడ పూర్ణ జవాబులను రాయవలెను.

iii) విషయాధారిత మాదిరి ప్రశ్నల జవాబులకు తగినంత ఖాళీస్థలము నివ్వబడినది. జవాబులను తగిన స్థలములలోనే రాయవలెను.

iv) లక్ష్యాధారిత మాదిరి మరియు విషయాధారిత మాదిరి ప్రశ్నలకు ఇచ్చిన సూచనలను అనుసరించవలెను.

v) విద్యార్థులు పెన్సిల్‌తో జవాబులను రాయరాదు. పెన్సిల్‌తో రాసిన జవాబులను మూల్యాంకనమునకు పరిగణించబడదు.

vi) బహు-ఎన్నిక ప్రశ్నల విషయములో తుడిచి రాయునది, దిద్ది రాయునది, గుర్తుపెట్టునది, చేసినచో మూల్యాంకనమునకు అనర్హమగును.

vii) ఈ ప్రశ్న పత్రిక ఎ, బి మరియు సి అను మూడు భాగములుగా విభజింపబడినది. *ఎ-భాగము* నందు (గద్య, పద్య) - 67 అంకములు, *బి-భాగము* నందు (వ్యాకరణం, అలంకారం, ఛందస్సు) - 20 అంకములు, *సి-భాగము* నందు (వాక్యరచన మరియు సామెత) - 13 అంకములు.

viii) ప్రశ్న పత్రికను చదవుట కోసం 15 నిమిషాల కాలావకాశము ఇవ్వబడినది.

ix) కుడిపు ఇచ్చిన మార్జిన్‌లో ఏమియూ రాయకూడదు.

www.careerindia.com

CAREERINDIA



## భాగం - ఎ

### (గద్యము, పద్యము)

ఈ కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి : 11 × 1 = 11

1. కల్పన జన్మస్థలం ఏది ?

2. సామెత ఎలా ఏర్పడుతుంది ?

3. కంబారగారికి దేనికె జ్ఞానపీఠ ప్రశస్తి లభించినది ?

4. తండ్రికోసం అడవికి వెళ్ళింది ఎవరు ?

5. గంగలో పడిన భీముడు ఎక్కడికి చేరాడు ?

6. రామాయణంలో ఆనెగొందిని ఏమని పిలిచేవారు ?

7. అంధకారంలో దీపం ఎలాంటిది ?

8. కుంతీదేవిని కర్ణుడు ఎలా గుర్తుపట్టాడు ?

9. వజ్రనాభుడు ఎవరివల్ల వరాలు పొందాడు ?

10. మమకారం పాఠాన్ని రాసిందెవరు ?

11. శకుంతల భర్త ఎవరు ?

కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 9 × 2 = 18

12. గంగా తుంగలు ఏవిధంగా సమాన గౌరవాన్ని పొందాయి ?

13. కణ్వుడు ఎలాంటి తపస్వి ? అతడు ఏ పాశాన్ని తెంచుకోలేక పోయాడు ?

14. ధనధాన్య పుత్ర భాంధవ జన లాభంబులు దేనితో సరికావు ?

www.careerindia.com

CAREERINDIA



15. చీకట్లు లోకానికి ఏవిధంగా అందాన్ని గూర్చాయి ?

16. ఆదాయ సేకరణ అనగానేమి ?

17. అరిస్టాటిల్ ఎలా ప్రఖ్యాతి చెందాడు ?

18. పెద్దలమాట చద్దిమూట అని ఎందుకంటారు ?

19. పెదతండ్రి ఇంటిలో పాండవులు ఎలా మెలిగారు ?

20. కత్తిని వీరమనాయనికి ఇస్తూ రాయలు ఏమన్నాడు ?

కింది వానికి సందర్భములను వివరించండి : 4 × 3 = 12

21. "ధనమూల మిందం జగత్"

22. సన్మాన వేదిక సంతాప వేదికగా మారింది.

23. మాటలాడ పనికలిగి వచ్చితిని.

24. 'నేబోదు' నంచు గన్నీరు నించు.

కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి : 2 × 3 = 6

25. గోన బుద్ధారెడ్డి

26. శ్రీ దేవులపల్లి రామానుజ రావు

27. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : 1 × 4 = 4

ఆకాశంబును భూమియున్ ______________________________

______________________________

______________________________

______________________________ యనంతాభక్త చింతామణే!

లేదా



www.careerindia.com

CAREERINDIA



తనకున్‌గాని ధనంబదేల ____________________

____________________

____________________

____________________గిరీశా! యీశానసోమేశ్వరా

28. కింది పద్యాన్ని చదివి సారాంశమును రాయండి : $1 \times 4 = 4$

ఎద్దుల దోలెడు నెడనీశ్వరుండు
విత్తనములు చల్లువేళ పద్మజుడు
పంటప్రోవును చేయుపట్ల శ్రీశుండు
మూర్తిత్రయా రూపమును గొంటివీవు!

కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి : $2 \times 4 = 8$

29. కల్పనా చావ్లా బాల్యాన్ని గురించి రాయండి.

*లేదా*

కల్పనా చావ్లా వివాహ జీవితాన్ని గురించి తెలపండి.

30. కుంతీదేవి మాతృహృదయాన్ని వర్ణించండి.

*లేదా*

కర్ణుని మాతృభక్తిని వివరించండి.

ఈ కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి : $4 \times 1 = 4$

31. విజయనగర సామ్రాజ్యమును సంగమ, సాళువ, తుళు, అరవీడు అను నాలుగు వంశముల రాజులు పరిపాలించిరి. వీరిలో అరవీడు వంశస్థుడైన శ్రీకృష్ణదేవరాయలు రాజుయేకాక గొప్ప కవిగా కీర్తిని పొందాడు రాయలు తమ పాలనలో నున్నప్పుడు హంపిలో విఠలదేవాలయమును కట్టించి దానిలో శ్రీకృష్ణ విగ్రహమును ప్రతిష్ఠించాడు. ఈ ఆలయము ముందు నాలుగు చక్రములతో చేయబడిన రాతి రథము నేటికి యాత్రికుల దర్శనార్థమై విరాజిల్లుచున్నది.

ప్రశ్నలు :

అ) విజయనగర సామ్రాజ్యమును పాలించిన వంశముల పేర్లు తెలపండి.

ఆ) అరవీడు వంశమును పరిపాలించిన రాజు పేరేమి ?

ఇ) హంపిలో శ్రీకృష్ణదేవరాయలు కట్టించిన దేవాలయం ఏది ?

ఈ) విఠలదేవాలయము ముందు ఏ రథము కలదు ?



www.careerindia.com

CAREERINDIA



## భాగం - బి

### (వ్యాకరణం, అలంకారం, చందస్సు)

ఈ కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును ఎన్నుకొని ఇచ్చిన ఖాళీస్థలములో క్రమాక్షరముతో పాటు జవాబు రాయండి : $10 \times 1 = 10$

32. 'కృషీవలుడు' — ఈ పదానికి అర్థం

(ఎ) రైతు (బి) రాజు

(సి) వ్యాపారి (డి) మంత్రి

33. 'నీరు, తోయం' — అను పదమునకు నానార్థములు నిచ్చుపదం

(ఎ) పదకం (బి) ఉదకం

(సి) పురం (డి) ప్రాంతం

34. 'పుడమి, ఉర్వి, అవని, ధరిత్రి' — అను పదమునకు పర్యాయ పదం

(ఎ) ఆకాశము (బి) భూమి

(సి) పాతాళం (డి) వైకుంఠము

35. పురము — పదమునకు వికృతి పదం

(ఎ) ప్రాంతము (బి) పర్వము

(సి) దూరము (డి) ప్రోలు

www.careerindia.com

CAREERINDIA



36. పుష్పము, పండు, పిందె, జంతువు — వీనిలో గుంపుకు చెందని పదం

(ఎ) పుష్పము (బి) పండు

(సి) పిందె (డి) జంతువు

37. 'వస్త్రాదులు' — ఇది ఈ సంధియగును.

(ఎ) సవర్ణదీర్ఘ సంధి (బి) గుణ సంధి

(సి) ఉకార సంధి (డి) త్రిక సంధి

38. 'గంగాతుంగలు' ఇది ఈ సమాసం

(ఎ) షష్ఠీతత్పురుషం (బి) ద్విగు సమాసం

(సి) ద్వంద్వ సమాసమం (డి) రూపక సమాసం

39. ఓ, ఓయి, ఓరి — ఈ విభక్తి యొక్క ప్రత్యయములు

(ఎ) ప్రథమా విభక్తి (బి) ద్వితియా విభక్తి

(సి) చతుర్థీ విభక్తి (డి) సంబోధనా ప్రథమా విభక్తి

40. ఉత్పలమాలలో — ఈ గణములు వచ్చును.

(ఎ) మ స జ స త త గ (బి) న జ భ జ జ జ ర

(సి) భ ర న భ భ ర వ (డి) స భ ర న మ య వ

41. ఉదధి, కడలి, సాగరం — అను పదములకు పర్యాయ పదం,

(ఎ) కాలువ (బి) చెఱువు

(సి) సముద్రం (డి) కొలను



www.careerindia.com

CAREERINDIA



కింది వాటికి పద సంబంధాలను రాయండి : 4 × 1 = 4

42. ఆశ × నిరాశ ; విఫలం × ........................ .

43. దేవ + ఆలయం = దేవాలయం ; శివ + ఆలయం : ........................ .

44. ఆ, ఈ, ఏ లు - త్రికములు ; ఇ, టి, తి లు : ........................ .

45. వృద్ధులు = ముసలివాళ్ళు ; పసిడి = ........................ .

46. ఈ కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించండి ఏ పద్య పాదమో తెలుపుము : 1 × 3 = 3

బలసి పొదుంగు వ్రేగుపఱుపంగగభీరరవంబుతోడివీ

47. ఈ కింది వాక్యము నందలి అలంకారమును వివరించండి : 1 × 3 = 3

కన్నడభూమాత ఎదపై బంగారు నగలను ధరించి తుంగ భద్రానదివలె అందముగా వున్నది.

## భాగం - సి
### (సామెత, లేఖ మరియు వ్యాసం)

48. కింది సామెతలలో *ఒక* దానిని వివరించండి : 1 × 3 = 3

కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా ?

*లేదా*

కడవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ.

49. ఈ కింది వానిలో ***ఒకదానికి*** లేఖ రాయండి : 1 × 5 = 5

బదలీ పత్రము కొరకు పాఠశాల ముఖ్యోపాధ్యాయులకు లేఖ రాయండి.

*లేదా*

మీ పాఠశాలలో జరుపుకొన్న గణతంత్ర దినోత్సవమును గూర్చి మిత్రునికి లేఖ రాయండి.

50. ఈ కింది వానిలో ఏదేని *ఒక* వ్యాసమును రాయండి : 1 × 5 = 5

✳ కుటీర పరిశ్రమములు - లాభములు

✳ దూరదర్శిని - లాభనష్టములు

✳ విద్యార్థులు - క్రమశిక్షణ



www.careerindia.com